విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 11, నవంబర్ 2024

మురుగు నీరును తొలగించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని నందలపాడు, రైల్వే స్టేషన్ రహదారిలో ఉన్న మురుగునీరును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ దాదాపు రెండు సంవత్సరాల నుండి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. నందలపాడు, రైల్వే స్టేషన్ కాలనీలలోకి ప్రజలు వెళ్లాలన్న మురుగు నీటిలోనే వెళ్లాల్సిందే. వాహనదారులు మురుగు నీటిలో వెళ్లే సమయంలో మురుగునీరు చిట్లడంతో దుర్వాసన వెదజల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు మాత్రం తాత్కాలికంగా మురుగునీరు తొలగిస్తున్నారు. కానీ నిత్యం మురుగునీరు పారుతూ ఉంది. కావున మున్సిపల్ అధికారులు నందలపాడు,రైల్వే స్టేషన్ ప్రజల ఆవేదన అర్థం చేసుకొని మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మురుగునీటిని తొలగించి, శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరారు.

అమరవీరుల స్మారక స్థూపం సిద్ధం

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : కుందుర్పి మండలం బెస్తరపల్లి సీపీఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అమర వీరుల స్మారక స్థూపం, నూతన పార్టీ కార్యాలయం, గ్రంథాలయ ఆవరణాన్ని నియోజకవర్గ నాయకులు ఆదివారం సందర్శించారు. డిసెంబర్ 29న జరగబోయే అమర వీరుల స్మారక స్థూపం ఆవిష్కరణ, కార్యాచరణ పై చర్చించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి సంజీవప్ప, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,నియోజకవర్గ కార్యదర్శి జి.గోపాల్,నియోజకవర్గ సహాయ కార్యదర్శి నరసింహులు,కుందుర్పి మండల సెక్రెటరీ శివలింగప్ప, బెస్తరపల్లి సిపిఐ సీనియర్ నాయకులు ఓబులపతి, బికే గోపాల్,కళ్యాణదుర్గం టౌన్ సెక్రటరీఓంకార్, బ్రహ్మసముద్రం మండలం సెక్రటరీ నాగరాజు నాయక్, బెస్థరపల్లి గ్రామశాఖ కార్యదర్శి చలపతి, రామదాసు, గంగాధర,లెనిన్‌బాబు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - అనంతపురం : అనంతపురం రూరల్ మండలం కోడిని జర్నలిస్టు కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. అనంతపురంలోని ఆమె నివాసంలో ఏపీయూడ బ్ల్యూజే ఆధ్వర్యంలో ఆదివారం జర్నలిస్టులు కలిసి వినతి పత్రం అందించారు. జర్నలిస్టు కాలనీలో ఖాళీగా ఉన్న స్థలాలను సీనియర్లు,అర్హులైన వారికి కేటాయించాలని ఈ సందర్భంగా కోరారు. ఇప్పటికే పట్టాలు పొంది రికార్డులో నమోదు కాని వారి వివరాలను గ్రాండ్ రికార్లో ఎక్కించేందుకు చర్యలు తీసుకోవాలని వివరించారు. అక్రమంగా స్థలాలు పొందాలని చూస్తున్న వారి చర్యలను నివారించాలని ఆక్రమణల తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారికి కాలనీలో పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న అన్ని సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు రమణ, శ్రీరాములు, రామచంద్ర, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, ట్రెజరర్ చౌడప్ప, పలువురు కెమెరామెన్లు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

అర్జీల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కూడేరు : గ్రామ సచివాలయాల వద్ద సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 18న వ్యక్తిగత అర్జీల సమ ర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.కేశవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా 18న నిర్వహించే అర్జీల కార్యక్రమాల కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం కేశవ రెడ్డి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామా ల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చే 1 సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)లు ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లింది అని తెలిపారు. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు యిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదన్నారు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా

కేవలం రూ. 1,80,000/-లు మాత్రమే ప్రకటించడం జరిగింది అన్నారు. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తిచేయలేమని, పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్ట లే దన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలాన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జె.మల్లికార్జున, వ్యవసాయ. కార్మిక సంఘము జిల్లా కమిటీ సభ్యులు పెరుగు సంగప్ప, వ్యవసాయకార్మిక సంఘము జల్లా నాయకులు సూర్య నారాయణ, రమణ, తాలూకా అధ్యక్షులు మాలరాయుడు,సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏ లోకేష్‌ను ఉద్యోగం నుండి తొలగించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: నిబంధనలకు విరుద్ధంగా స్థానికేతరుడైన లోకేష్‌కు విడపనకల్లు గ్రామ రెవిన్యూ సహాయకుడిగా ఉద్యోగం ఇచ్చారని ఆయనను వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలని సీపీఐ నియోజకవర్గ నాయకులు చెన్నరాయుడు ఆరోపించారు. ఆదివారం విడపనకల్లు లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానికంగా నివసించే అర్హులైన అభ్యర్థులను పక్కనపెట్టి లోకేష్ ను ఎలా నియమించారని ఆయన ప్రశ్నించారు. 2012 సంవత్సరంలో లోకేష్ వీఆర్ఏగా నియామకం అయినట్లు ఆర్డర్ కాపీ ఉందని అయితే గత 12 సంవత్సరాలుగా ఆయన ఏ ఒక్క రోజు విడపనకల్లు గ్రామంలో కానీ కార్యాలయంలో కూడా కనిపించలేదని విధులు నిర్వహించకుండానే ఎక్కడో ఉంటూ జీతం తీసుకుంటున్నారని ఇతని నియామకంపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

రోడ్డుపై గుంత...చూసి నడవండి బాబు

విశాలాంధ్ర - ఆత్మకూరు : ఆత్మకూరు బస్టాండ్ వద్ద మెయిన్ రోడ్డుపై గుంత దర్శనమిస్తోంది.ప్రయాణంలో ఏమరిచారో గోతిలోకి పడ్డట్టే కాస్త జాగ్రత్తగా చూసి నడవకపోతే ఇబ్బందికరమే.రోడ్డు ఆర్ అండ్‌బిది అయినా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నది.దీనిని ఎవరు రిపేరు చేస్తారో కానీ చాలా కాలంగా గుంత ఇలా దర్శనమిస్తూనే ఉంది.నానాటికి ఆగుంత వెడల్పు పెరుగుతూ ఉన్నది. అధికారులు స్పందించి దీనికిమరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పెట్రోల్ పోసుకుని వివాహిత ఆత్మహత్య యత్నం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండల పరిధిలోని మురడి గ్రామానికి చెందిన వివాహిత శైలజ ఆదివారం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే మురడి గ్రామంలో నివాసం ఉంటున్న శైలజ తన అక్క భర్త అయిన గంగాధర్‌ను ఒక సంంత్సరం క్రిందట ప్రేమించి రెండో వివాహం చేసుకోగా, శైలజ తన భర్త, తన అక్క మౌనికతో కలిసి మురుడిలో కాపురం ఉంటూన్నారని, తను తన అక్క భర్త గంగాధర్‌ను పెళ్లి చేసుకోవడం వల్ల తన తల్లిదండ్రులు,తన అక్క బాధపడుతుందని, ఆదివారం తెల్లవారుజామున మురడిలోని తన ఇంటి బయట పెట్రోల్ పోసుకొని నిప్పటించుకోగా అది గమనించిన కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారు మంటను ఆర్పి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అనంతపురం హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది.ఈమె పుట్టినిల్లు విడపనకల్లు మండలంలోని గాజుల మల్లాపురం,తల్లిదండ్రులు ఓబయ్య, తాయమ్మ, తన అక్క మౌనిక కు ఒక కొడుకు, ఒక కూతురు సంతానం.దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

ఎరువుల దాకాణంలో చోరీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో మహాదేవ్ ఎరువుల దుకాణంలో ఆదివారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది ఎరువుల దుకాణం షట్టర్ తాళాలు పగలగొట్టిన దొంగలు క్యాష్ బ్యాక్ లో ఉన్న 90 వేల రూపాయల నగదును అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980-81లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పూర్వపు ఉపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి, కేశవ రెడ్డి, సుబ్బారెడ్డి, శేషప్ప,యాడికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. దాదాపు 44 సంవత్సరాల తర్వాత కలుసు కున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు.అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు పూల హారాలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరంవచ్చిన చిన్ననాటి మిత్రులకు మంచి విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శివ షణ్ముఖ రెడ్డి, ధ్రువ నారాయణ, భాస్కర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఆదిరెడ్డి. సా రెడ్డి రామ శేఖర్ రెడ్డి దేవేంద్ర నాయుడు, ఆదిశేషయ్య లక్ష్మిరెడ్డి, మద్దాల ఈశ్వరయ్య, నజీర్, భువనేశ్వరి, కుల్లాయమ్మ, వెంగమాంబ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర - శింగనమల : మండల వ్యాప్తంగాపెన్నానది పరీవాహక ప్రాంతం లో ఉన్న గ్రామాలు కల్లుమడి తరిమెల, నిదనవాడ, రాచేపల్లి, ఇరువెందుల,సలకంచేరువు, ఉల్లికల్లు, ఉల్లికంటిపల్లి వగైరా,కూతలేరు వంక పరీవాహక ప్రాంతంలో ఉన్న పెరవలి, పెద్దజలాలపురం, చీలే పల్లి,జులా కాలువ తదితర గ్రామాల పరిధిలో అధికారుల ఆదేశాల మేరకు శింగనమల మండలం తహశీల్దార్, శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య,శింగనమల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర సిబ్బంది పరివేక్షణ లో 24 గంటలు పహారాలో గ్రామ రెవెన్యూ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు గ్రామ రెవెన్యూ సహాయకులు, పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తుంటారని,ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలించాలని చూస్తే అట్టి వారి పై చట్ట పరమైన గట్టి చర్యలు తీసుకుంటామని శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య, ఎస్సై చంద్రశేఖర్ లు హెచ్చరించారు.

ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేత

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప స్వామి వారి దేవాలయం నందు గ్రామస్తులందరి సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయమునకు ఆకుల ఆంజనేయులు,శ్రీమతి అరుణమ్మ (నార్పల మాజీ మండల అధ్యక్షురాలు)15,000 రూపాయలు ,టీడీపి యువనాయకులు ఆకుల బాబు తన వంతుగా 20,000 రూపాయలు విరాళంగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మేంద్ర స్వామికి అందజేశారు.

ఘనంగా టిప్పు సుల్తాన్ 275వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణం టిప్పు సుల్తాన్ ఇత్తహదుల్ ముస్లిమీన్ కమిటీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద టిప్పు సుల్తాన్ 275వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిప్పు సుల్తాన్ జయంతి సందర్భంగా గుంతకల్లు యువ నాయకులు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి టిప్పు సుల్తాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం కమిటీ సభ్యులు పవన్ గౌడ్ కు శాలువాతో సత్కారించారు .ఈ కార్యక్రమం లో టిప్పు సుల్తాన్ కమిటీ సభ్యులు జబీర్, నూర్, నిజాం ,గౌస్, రెహమాన్, కరీం,ముస్లిం సోదరులు పట్టణం టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్ల సమస్యలపై చలో సచివాలయం

విశాలాంధ్ర - రాయదుర్గం అర్బన్: పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆదివారం సీపీఐ కార్యాలయం లో కరపత్రాలు విడుదల చేశారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నాగార్జున మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపియ్యలేదన్నారు. గతం ఇచ్చి ఒక సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయులు ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్ళింది కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సుముఖత చూపలేదు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 మాత్రమే ప్రకటించారు. ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేదని పేదలు చెప్తున్నారు అన్నారు. అనంతరం టీడీపీ ఇచ్చిన హామీని త్వరగా ప్రారంభించాలని అన్నారు. ప్రతి పేద ఇంటికి 4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగింది అని అన్నారు. ఈ సమస్యపై సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా నవంబర్ 18న వ్యక్తిగత అర్జీలు సమర్పణ గ్రామ సచివాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పట్టణ కార్యదర్శి కోట్రేష్, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష తిప్పే స్వామి, కార్యదర్శులు నరసింహులు, సిపిఐ రాయదుర్గం మండల కార్యదర్శి దుర్గన్న, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా కోశాధికారి ఆంజనేయులు, సీపీఐ నాయకులు మారెప్ప, భద్రి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం : రాష్ట్రంలో దీర్ఘకాలికంగా నిలిచి పోయిన ఉన్న విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కా రించాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్‌టియు జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలల గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్న 11 లక్షల మంది ఉద్యోగ ,ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు.ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని పరిష్కరించడంలో చొరవ చూపడం లేదన్నారు. 12వ పిఆర్సి కమిషన్ నియమించి, పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా 30% మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలన్నారు. యువ గళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు జీవో నెంబర్ 117 ను వెంటనే రద్దుచేయాలన్నారు. సిపిఎస్ /జిపిఎస్ లను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. పెండింగ్ లో ఉన్న 21 వేల కోట్ల రూపాయల బకాయిలను మంజూరు చేయాలన్నారు. 500 మంది విద్యార్థులు పైబడిన ఉన్నత పాఠశాలకు బోధ నేతర సిబ్బందిని నియమించాలన్నారు. ఉపాధ్యాయులకు బోధ నేతర పనులను తగ్గించాలని, ఎంఈఓ 1 ఎంఈఓ 2 లకు సమాన అధికారాలను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి సూర్యుడు, రాష్ట్ర కౌన్సిలర్ మరియు రాష్ట్ర మున్సిపల్ ఉపాధ్యాయుల కన్వీనర్ ఫణి భూషణ్, రాష్ట్ర కౌన్సిలర్ మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయ వాణి కో కన్వీనర్ జి కిషోర్, జిల్లా కార్యదర్శిజి మల్లిఖార్జున, మండల నాయకులు చంద్ర శేఖర్ స్వామి, రామక్రిష్ణ, ఆర్ కె నాయుడు, నరసింహులు, కృష్ణప్ప,రమేష్,గంగాధర్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటా సేవలు మారువలేనివి

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం: పద్మశ్రీ రతన్ టాటా సేవలు చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు. ఆదివారం కళ్యాణదుర్గం లో రతన్ టాటా చిత్రపటానికి నివాళి అర్పించిన పలువురు ఉద్యోగులు మాట్లాడారు. రతన్ టాటా కి భారత రత్న అవార్డు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో చల్లా కిషోర్ చౌదరి, లింగప్రసాద్, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ నాప నరసింహులు, మాట్లాడుతూ టాటా తన వ్యాపారల లో రాబడి లో 90శాతం ప్రజలకు ఇవ్వడం చాలా గొప్ప మనిషి అని, ఎంతో దానగుణం ఉన్న టాటా లేకపోవడం నిరుద్యోగులకు తీరని లోటని కొనియాడారు, టాటా గారికి భారత రత్న ఇవ్వడం సముచితం అని అందరు అన్నారు, కార్యక్రమం లో ఇంజినీర్ నారాయణ, మల్లికార్జున, సతీష్ కుమార్,రోజీ రాజేష్, మత్రి స్వామి, చాపిరి హనుమంత రెడ్డి,ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్ చౌదరి, మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి,, బాబా, వెటర్నరీ మల్లి, ఉద్దేవ్ సింహ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని మరూరు 44వ జాతీయ రహదారి నుండి చాపట్ల గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి ఈనెల 2వ తేదీన భూమి పూజ చేశారు. రూ.1.59కోట్లతో నిర్మించనున్న తారు రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆదివారం టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ధర్మవరపు మురళీ వెంట చాపట్ల కుమార్, బైటీన్ ప్రసాద్, అనిల్ ఉన్నారు.

గజగౌరీ ఉత్సవాలు.. ముస్తాబైన ఆలయాలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: భక్తుల పాలిట కొంగు బంగారం గజగౌరీ దేవి ఉత్సవాలను ఏటా కార్తీక మాసంలో పౌర్ణమి రోజు నుంచి మూడు రోజుల పాటు మహిళలు అత్యంత వైభవంగా జరుపుకొంటారు. కర్ణాటక సరిహద్దు మండలాలైన బొమ్మనహాళ్,కణేకల్లు,డి.హీరేహాళ్, విడపనకల్లు మండలాల్లో ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. ఒక్కొక్క ప్రాంతంలో అమ్మవారిని గజగౌరీదేవి అని, కద్లే గౌరమ్మ అనే పేర్లతో పిలుస్తారు. తెలంగాణలో బతుకమ్మ, సమ్మక్క సారక్క జాతరలను తలపించే విధంగా ఇక్కడ 15వ తేదీ నుంచి ఉత్సవాలను జరగుతున్న నేపథ్యంలో మండంలోని ఉద్దేహాళ్, ఉంతకల్లు, లింగదహాళ్,గోవిందవాడ, శ్రీధరఘట్ట, బొల్లనగుడ్డం, బొమ్మనహాళ్,గోనేహాళ్,దర్గాహొన్నూరు, సింగనహళ్లి, కృష్ణాపురం తదితర గ్రామాల్లోని ఆలయాల వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు.

గౌరీ దేవి ఉత్సవాలు ఇలా... ఈ నెల 15వ తేది శుక్రవారం నుంచి మండలంలోని ఉద్దేహాళ్, ఉంతకల్లు, బొమ్మనహాళ్, శ్రీధరఘట్ట, కృష్ణాపురం, సింగేపల్లి, బొల్లనగుడ్డం, గోనేహాళ్, తదితర గ్రామాల్లో గజగౌరీదేవి విగ్రహా ప్రతిష్ఠ, రాత్రి నోములు,16 వ తేదినసాయంత్రం 5 గంటలకు నుంచి గజగౌరీదేవికి ప్రత్యేక చక్కెర హారతులు, ప్రత్యేక పూజలు, 17న తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి రథోత్సవం ఊరేగింపు అనంతరం నిమర్జనోత్సవం జరుగుతుంది. అలాగే మండలంలోని గోవిందవాడ, కల్లళ గ్రామాల్లో 18వ తేదీ కద్లే గౌరీ విగ్రహా ప్రతిష్ఠ, 19న తేదీన కద్లే గౌరీదేవికి ప్రత్యేక చక్కర హారతులు, 20న కద్లే గౌరీదేవి ఊరేగింపు, నిమర్జనోత్సవం జరుగుతున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

తెప్పోత్సవం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల మండల కేంద్రంలోని శ్రీ రంగరాయల చెరువులో ఈనెల 13వతేదీ బుధవారం తెప్పోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వేద పండితులు సుబ్బరంగయ్య శాస్త్రి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో తెప్పోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆయన తెలిపారు. శింగనమల గ్రామ ప్రజలు మరియు మండల ప్రజలు,ఆయకట్టు రైతులు,పలు ఆలయాల కమిటీ సభ్యులు,దేవాదాయ శాఖ మరియు ఎండోమెంట్ శాఖ ఆధ్వర్యంలో తెప్పోత్సవం కార్యక్రమం జయప్రదం చేయవలసినదిగా కోరారు. కార్తీక మాసంలో తెప్పోత్సవ కార్యక్రమం గత శతాబ్దాల కాలం నుంచి నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే తెప్పోత్సవం కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, టిడిపి సీనియర్ నాయకులు బండారు రవికుమార్, బండారు లీలావతి, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్తీక మాసంలో నిర్వహించే తెప్పోత్సవ కార్యక్రమం ఆరోగ్యానికి కూడా ఎంతో శుభప్రదమని,కార్తీక మాసంలో కార్తీక స్నానం ఆచరించడం, దీపం వెలిగించడం ఎంతో శుభప్రదమని తెలిపారు. కార్తీక మాసం అందరికీ ఎంతో శుభప్రదమన్నారు. తెప్పోత్సవంలో భాగంగా గోల్కొండ వెంకటరమణ స్వామి, దుర్గాంజనేయస్వామి,షిరిడి సాయినాథ్,శ్రీ సీతారాములు,శివపార్వతులు, నగరేశ్వర స్వామి విగ్రహాలు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలియజేశారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ పూజా కార్యక్రమంలోమండలంలోని రైతులు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

ఆర్‌ఆర్ డాన్స్ ఆకాడమీకు అరుదైన గౌరవం

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలో ఆర్.ఆర్ డాన్స్ అకాడమీ కు చెందిన రితిక,కుంట్లపల్లి భార్గవ్,షర్వానంద్,రాహుల్, భార్గవ్ నాయుడు హైదరాబాద్ నగరంలో తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఆదివారం రాష్ట్ర స్థాయి నృత్య ప్రదర్శనలలో జరిగిన నృత్యోస్తవాలలో పాల్గొని ఇంగ్లీష్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డును సాధించారు. ఈ సందర్భంగా వరల్డ్ రికార్డును ప్రముఖ నృత్య గురువులు డాక్టర్ తాళ్లపాక సందీప్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ రికార్డు ను సాధించిన సందర్భంగా ఆర్.ఆర్ డాన్స్ అకాడమీ డాన్స్ మాస్టర్ రవి మాట్లాడుతూ,విశ్వ ఆర్ట్స్,ఆర్.కె కళా ఫౌండేషన్ నిర్వహించిన ఈ నృత్యోత్సవాలలో పాల్గొని ఇంగ్లీష్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డును సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల కళాకారులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం మండలంలోని పూలకుర్తి గ్రామంలో ఆదివారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వివరాలు బళ్లారి జిల్లా రజాపురం గ్రామానికి చెందిన తిప్పయ్య, ఓబక్క లకు నలుగురు కూతుళ్లు, ఒక కొడుకు సంతానం కాగా, మూడవ కూతురిని నాగరత్నమ్మ(28) డి.హీరేహల్ మండలంలోని పులకుర్తి గ్రామానికి చెందిన శ్రీరాములు కిచ్చి ఆరు సంవత్సరాలు కిందట వివాహం చేయగా, ఒక కొడుకు సంతానం కాగా,కొన్ని సంవత్సరాల నుండి తన భర్త శ్రీరాములు,అత్త రేణుకమ్మ, మరిది గవిసిద్దలు వేధించే వారిని తన కూలి డబ్బులను కూడా తనకు తన బిడ్డకు ఖర్చు పెట్టుకుంటాను అంటే ఒప్పుకునే వారు కాదని,ప్రతి విషయానికి ముగ్గురు వేధించే వారిని నిన్నటి రాత్రి భర్త గొడవ పడటంతో రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని చనిపోగా తండ్రి తిప్పయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురి పై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

అనంత అర్బన్ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా దాదా గాంధీ



విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : అనంతపురం అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌గా దాదా గాంధీని నియమించినట్లు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షు రాలు వైస్ షర్మిల రెడ్డి ఆదివారం అధికారికంగా వెల్లడించారు. అనంతపురము కాంగ్రెస్ అర్బన్ ఇంచార్జ్‌గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డికి గారి కృతజ్ఞతలు తెలిపారు.శాలి దాదా గాంధీని చైర్మన్ మైనారిటీ డిపార్ట్మెంట్, అనంతపురము అర్బన్ నియోజకవర్గం ఇంచార్జి నియమించినందుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల అధినేత కీ. శే.వికే సుధీర్ రెడ్డి ఏడవ వర్ధంతి సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం ను సోమవారం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు గేట్స్ కళాశాల యాజమాన్యం పుర ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 11, నవంబర్ 2024

మాజీ విలేకరి మృతికి పలువురు సంతాపం

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ మండలం వెంకటాపురం తాండ వద్ద శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది, పెనుకొండ ఎగువగడ్డ వీధికి చెందిన విజయ్ కుమార్ మాజీ విశాలాంధ్ర విలేఖరి, ఆపరేటర్‌గా కొన్ని రోజులు పాటు పని చేశారు.పనిమీద వెళ్ళి,తిరుగు ప్రయాణంలో పెనుకోండకు వస్తుండగా,వెంకటాపురంతాండా సమీపంలో ఉన్న పంప్ హౌస్ సమీపంలోకి రాగానే బైకు అదుపు తప్పి బోల్తా పడటంతో విజయ్ సంఘటనా స్థలంలో మృతి చెందారు. అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆదివారం పెనుకొండ ప్రభుత్వ హాస్పిటల్ నందు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పెనుకొండ నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీరామ్ యాదవ్,త్రివేంద్ర, సుబ్రహ్మణ్యం, రమణమ్మ, కృష్ణమూర్తి,నంజుండ, తదితరులు పాల్గొన్నారు.

ఏడాదికి దాటిన వెలగని ఐమాక్స్ దీపాలు

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ సర్కిల్ సమీపంలో ఆర్‌వి జానకి రామయ్య ఘాట్ నుంచి పెట్రోల్ బంక్ వరకు ఉన్న ఐమాక్స్ వీధిలైట్లు ఒకటిన్నర సంవత్సరం నుంచి వెలగడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది సత్యసాయి జన్మదిన వేడుకలు సందర్భంగా కూడా సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. తిరిగి మరో వారం రోజుల నుంచి బాబా జన్మదిన వేడుకలు జరుగుతున్నాయి. సుమారు ఒక కిలోమీటర్ వరకు రాత్రి సమయంలో చీకటి ఏర్పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో గుర్తుతెలియని కారు డివైడర్ పైన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో ఆ విద్యుత్ స్తంభం దెబ్బ తినడంలో తొలగించడం జరిగింది. స్తంభం తొలగించినప్పటి నుంచి ఇంతవరకు వీధి దీపాలు వెలగడం లేదన్నారు. ఫలితంగా అక్కడ నుంచి పెట్రోల్ బంక్ వరకు వీధిలైట్లు లేక ద్విచక్ర వాహనదారులు ,ఇతర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,బాబా జన్మదిన వేడుకలు సమీపిస్తున్న పట్టణంలో ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధాన రహదారి గుండా ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు నిత్యం తిరుగుతున్న పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు.

రాష్ట్రాన్ని కేక్ మాదిరిగా తిన్న ఆ నలుగురు

విశాలాంధ్ర-కదిరి: వైసీపీ పాలెం లో నలుగురు వ్యక్తులు కలిసి రాష్ట్ర అభివృద్ధిని కేక్‌లా తిన్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఆర్ అండ్ బి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి ఉష చరణ్ కదిరి అభివృద్ధిపై మాట్లాడిన తీరు సరికాదు అన్నారు. రెండు కోట్ల ఇసుకపై సమాధానం ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో కలిసి రావాలని ఆధారాలతో సహా నిరూపిస్తానన్నారు. క్రిస్టియన్ ఆస్తులు కొల్లగొట్టిన దొంగలపై కేసు నమోదు చేశారని ఇందులో టిడిపి పాత్ర ఏమాత్రం లేదన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షురాలుగా ఉషా చరణ్‌శ్రీ మిమ్మల్ని గతిలేక పెట్టుకున్నారన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రతిరోజు ప్రెస్ మీట్ ల ద్వారా తెలియజేయడం ఎమ్మెల్యేగా తన కర్తవమన్నారు.గత వైసిపి పాలనలో పట్టణంలో వేచిన లేఔట్లలో 700 దొంగ పట్టాలు, 36 దొంగ పాస్ పుస్తకాలతో పాటు అనేక అవినీతి అక్రమాలు చేశారని ఆయన ఖండించారు.ప్రతిపక్ష బలంగా ఉండాలని ప్రజా సమస్యలపై పోరాడితే అధిప అధికారంలో ఉన్నకూటమి ప్రభుత్వం రెట్టింపుతో పని చేస్తామని ఆయన తెలిపారు.

గుండె పోటుతో యువకుడు మృతి

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి..

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: మండల కేంద్రంలోని బీసీ కాలనీకి

చెందిన టీడీపీ కార్యకర్త గంగాధర కుమారుడు శివ (25) కుటుంబాన్ని ఆదివారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. మృతుడి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుడు శివ కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ సభ్యులు పిట్టా ఓబుళరెడ్డి, మండల కన్వీనర్ జయచంద్ర, నిజాం , మీ సేవా సుధాకర్, మద్దిలేటి మనోహర్, టీడీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు హెచ్చరిక

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణ పరిధిలోని మడకశిర రోడ్డులో ఉన్న గొర్రెల పెంపకం క్షేత్రం జంక్షన్ వద్ద ఆదివారం వాహనదారుల పాటించాల్సిన నిబంధనలు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఎస్సై వెంకటేశ్వర్లు,ఆధ్వర్యంలో పలుచోట్ల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు వాహనదారులకు నియమ నిబంధనలు తెలియజేయడానికి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు, వాహనదారులందరికీ నియమ నిబంధనలపై వారికి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడకం సీట్ బెల్ట్ పెట్టుకోవడం వాహనఅన్ని రకాల అనుమతులు ఉండాలని అతివేగ ప్రమాదకరమని తెలియజేశారు. ఇలాంటి జాగ్రత్తలు తెలపడానికి ప్రతి కూడలి నందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి జాగ్రత్తలు నియమ నిబంధనలు తెలిపారు. ఎస్సై తో పాటుగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



విశాలాంధ్ర-కదిరి : పట్టణంలోని నానా దర్గా ఏరియాలో అక్రమంగా గంజాయి అమ్ముతున్న ముజాహిద్దిన్ అరెస్ట్ చేసినట్లు సీఐ నారాయణ రెడ్డి తెలిపారు. పోలీసులకు రాబడిన సమాచారం మేరకు కదిరి-పులివెందుల రోడ్ సమీపాన పాలిటెక్నిక్ కాలేజీ వద్ద అరెస్ట్ చేసి పుట్టపర్తి మేజిస్ట్రేట్ వద్ద హాజరు పరుచగా రిమాండ్ ఇవ్వడముతో ముద్దాయిని అనంతపురము జిల్లా జైలుకు పంపించినట్లు తెలిపారు.ముద్దాయి గతములో కూడా హత్యా,అక్రమ కర్నాటక మద్యము రవాణా కేసు, గంజాయి కేసుల్లోను ముద్దాయిగా ఉన్నాయన్నారు. పట్టణములో ఎవరైనా, ఎక్కడైనా గొడవలకు మూల కారణము అయినా, గంజాయి రవాణా, అమ్మకము వంటి వాటిలో పాత్ర ఉన్న, సంఘ వ్యతిరేఖ కార్య కలాపాలలో పాల్గొంటూ శాంతి భద్రతలకు విఘాతము కలిగించే వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడం రౌడీ షీట్‌లు ఓపెన్ చేయడము జరుగుతుందని సీఐ పేర్కొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - తలుపుల : స్థానిక మేజర్ పంచాయతీలో టీడీపీ మండల

కన్వీనర్ ముబారక్ ఆధ్వర్యంలో తలుపుల టౌన్, మెయిన్ బజార్ సంఘంబజార్, ఎగువపేట, కోట, పూలబజార్, బలిజపేటలలో టీడీపీ సభ్యత్వం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముబారక్ మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నమోదు కార్యక్రమం చేసుకుంటున్నారని, అదేవిధంగా మండల వ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేస్తామని తలుపుల మండల టీడీపీ నాయకులు అందరూ సహకారంతో సభ్యత నమోదు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 17వ బూత్ కన్వీనర్ అలీ, టీడీపీ యువనాయకులు అజంతుల్లా, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలానా ముస్తాక్ అహ్మద్ కి అభినందన వెల్లువ



విశాలాంధ్ర - ధర్మవరం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా రాష్ట్ర మై నారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్‌గా మౌలానా ముస్తాక్ అహ్మదును నియమించడం పట్ల ముస్లిం మైనారిటీ సంక్షేమం వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణములోని నోమాని, ముద్రస ఏ కాసి ఫుల్ ఉలూమ్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సయ్యద్ ఉమర్ ఫారూఖ్ వారు ముస్తాక్ అహ్మద్ కు తమ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మౌలానా ముస్తాక్ అహ్మద్ మరిన్ని పదవులను అధిరోహిస్తూ ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం కృషి చేయాలని వారు తెలిపారు.

బదిలీపై వెళ్లిన డిఈఓకు సన్మానం



విశాలాంధ్ర-లేపాక్షి : జవహర్ నవోదయ విద్యాలయంలో ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారిణిగా పనిచేస్తు బదిలిపై కడప జిల్లాకు వెళ్లిన మీనాక్షిని మండల విద్యాశాఖ అధికారులు నాగరాజు, కుల్లాయప్పలతో పాటు మండల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఆమెకు పూలమాలలు వేసి శాలువలతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతు మీనాక్షి జిల్లా విద్యాశాఖ అధికారిగా వుంటు విద్యాభివృద్ధికి కృషి చేసారని, ఆమె సేవలు మరువలేనివని తెలిపారు.

మానవత్వాన్ని చాటుతున్న వందేమాతరం టీమ్



విశాలాంధ్ర-తనకల్లు : మండలంలో ఏ చిన్న సమస్య వచ్చినా మేమున్నామంటూ ముందుకొచ్చి సహాయ సహకారాలు అందిస్తున్న వందేమాతరం టీం మరోసారి మానవత్వాన్ని చాటింది. మండల పరిధిలోని రత్నేనాయక్ తండా కి చెందిన రాజు నాయక్ భార్య యశోద తీవ్ర మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న విషయం వందేమాతరం టీం దృష్టికి రావడంతో వెంటనే వందేమాతరం టీమ్ సభ్యుడు కొండ్ల రమేష్ తక్షణ సహాయముగా రూ. 11500 అందించారు. కరోనా సమయంలో వారు అందించిన సేవలు, వారు ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్, రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి సాయ సహకారాలు అందించడం వంటి సేవా దృక్పథంతో వందేమాతరం టీం ముందుకు సాగుతున్నదని మండల ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం టీమ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

నేడు ప్రతిస్టాపన ఉత్సవానికి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ...అక్కగార్ల దేవర పల్లి పొలిమేరలో వెలసిన ఆలయం లో ఏడుగురు అమ్మవార్ల బొమ్మ లింగేశ్వర స్వామి నూతన విగ్రహాల ప్రతిష్టపన, జలది ఉత్సవం జరుగుతున్న నేపథ్యంలో స్థానిక మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో పాటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరవుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక టీడీపీ నాయకులు తెలిపారు.

మనోబంధు సేవలను విస్తరిస్తాం



విశాలాంధ్ర - ధర్మవరం : మనోబంధు ఫౌండేషన్ సంస్థను ఇండియన్ రెడ్ క్రాస్ ద్వారా విస్తరించడం విస్తరించడం జరుగుతుందని డాక్టర్ సత్య నిర్ధారణ, డాక్టర్ నరసింహులు, శ్రీ సత్య సాయి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద సంస్థలతో సమావేశములో కార్యాచరణ ప్రణాళిక పై చర్చలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మనోబంధు సేవలను విస్తరించడానికి కార్యక్రమ ప్రణాళికలను సంసిద్ధం చేస్తున్నట్లు వారి తెలిపారు. మానసిక బాధితుల పునరావాసం కల్పించడానికి ఏపీలోని అన్ని జిల్లాలలోనూ స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములు చేయడానికి మనోబంధు ఫౌండేషన్ కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన సత్య నిర్ధారణ నిర్వహించారు. తదుపరి వివిధ స్వచ్ఛంద సంస్థలతో ముఖాముఖిని కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రహదారి మానసిక బాధితులకు పునరావాస కార్యక్రమాలు నిర్వహించేలా ఉత్తేజాన్ని కలిగించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ మూడవ తేదీన ధర్మవరంలోని పోలా ఫంక్షన్ హాల్లో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మనోబంధు కవిత శీర్షికను ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా మనో బంధు కన్వీనర్ గా వీరే శ్రీరాములు ఎంపిక కావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే, పరిష్కార దిశలో అందరూ నడవాలని తెలిపారు. తదుపరి గుంతకల్ నుండి రాధా మహిళా మండలి తులసి భాయ్ కూడా మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అన్న దృక్పథంతో అందరూ వెళ్లాలని తెలిపారు. అనంతపురం పాస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రామప్ప మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ రాయచోటి లో జరిగే స్వచ్ఛందల సంస్థల సమావేశంలో మరింత చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా జాతీయస్థాయిలో వీటిని పరిచయం చేయడానికి కడప నగరంలో డిసెంబర్ 8వ తేదీన సామాజిక చైతన్య సంస్థ వారిచే ప్రజాసంఘాల స్వచ్ఛంద సంస్థల నేషనల్ వర్క్ షాప్ లో తెలియజేస్తామని తెలిపారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు.మానసిక బాధితుల యొక్క సమాచారం ఎవరికైనా తెలిసి ఉంటే శ్రీరాములు సెల్ నెంబర్ 73308004832 తెలాపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, తులసి బాయ్, రామప్ప, రోటరీ క్లబ్ నరేందర్ రెడ్డి, జయసింహ, వేణుగోపాల్, రమేష్, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కాళీపట్నం రామారావు ఓ గొప్ప సాహితివేత్త

విశాలాంధ్ర - అగళి : డాక్టర్ కాళీపట్నం రామారావు ఓ గొప్ప సాహితివేత్తని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కె.హరిప్రసాద్ పేర్కొన్నారు. నవంబర్ 9, 1924 శ్రీకాకుళం జిల్లాలో మురపాక గ్రామంలో డాక్టర్ కాళీపట్నం రామారావు జన్మించారు. అతను ఓ గొప్ప సాహితీవేత్త కళాపోషకుడు ఓ తపస్వి, ఓ మహర్షి ,ఓ మార్గదర్శి, ఓ ఆశయ సాధకుడు, లక్ష్యం ఉన్నతంగా ఉత్తమంగా నిలిపిన ఓ మాస్టారన్నారు.అతను గణితంలో బోధకుడు అయినప్పటికీ తెలుగు తల్లి ముద్దుబిడ్డగా,తెలుగు తల్లి మణిహారంలో ఓ ఆభరణంగా వెలసిన ఓ రచయిత, కవి కూడాను కాళీపట్నం రామారావుని అందరూ ముద్దుగా కా.రా అంటూ పిలుస్తారు.ఇతను దాదాపుగా 64 రచనలు చేశారు.ఇంకను 18వేల కథలను సేకరించి వాటిని, ఆ రచయితలను,ఆ కవులను ప్రదర్శించడానికి, ఒకథా నిలయం ఏర్పాటు చేయాలని సంకల్పించినారు.తన సాహితీ కృషికి 1996లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు రావడం, దానికి తోడుగా వచ్చిన పారితోషకాన్ని కూడా,తాను సంకల్పించిన కథా నిలయానికి వెచ్చించి, కథా నిలయం నిర్మించి భావితరాలకు ఆదర్శంగా,ఆచరణీయంగా, ఆశయసాధకునిగా, మార్గదర్శిగా నిలిచిపోయారని అవార్డు గ్రహీత హరిప్రసాద్ పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా సాహితీ చైతన్య కిరణాలు అధ్యక్షులు శ్రీ ఉమామహేశ్వర రావు నిర్వహించిన కాళీపట్నం రామారావు శతజయంతి సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో శ్రీ సత్య సాయి జిల్లా రొళ్ల మండలం రత్నగిరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే.హరిప్రసాద్ పాల్గొన్నారు. కాళీపట్నం రామారావు జీవిత చరిత్రను తన కవితల రూపంలో పాటల రూపంలో రాసినందులకు హరి ప్రసాద్‌ని ప్రశంసిస్తూ ప్రశంసా పత్రాన్ని అందుకొన్నారు.

కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ లక్ష్యం

విశాలాంధ్ర - ధర్మవరం : పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యం అని అధ్యక్షులు బి.జయసింహ, కార్యదర్శి డి.నాగభూషణ,కోశాధికారి వై.సుదర్శన్ గుప్తా,ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ గట్టు హరినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) లో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ వివిధ రూపాలలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సేవలను అందిస్తూ పేద ప్రజల మన్ననలను పొందుతుండడం మాకెంతో సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. అంతేకాకుండా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరము రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కూడా నడుస్తోందని తెలిపారు. ఈ కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం రోటరీ క్లబ్బు ,శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ- శ్రీ సత్య సాయి జిల్లా వారి సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు గోరకాటి పుల్లమ్మ, కీర్తిశేషులు గోరకాటి పెద్దారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గోరకాటి ప్రమీలమ్మ గోరకాటి రఘునాథరెడ్డి వ్యవహరించడం పట్ల క్లబ్ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరానికి వచ్చిన పట్టణ,గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ప్రతి పేదవానికి ఉచిత వైద్యం, ఉచిత ఆపరేషన్లు, ఉచిత రవాణా సౌకర్యం, ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ శిబిరంలో 145 మంది కంటి రోగులు పాల్గొనగా అందులో 96 మందికి ఆపరేషన్కు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఆపరేషన్లు చేయించుకున్న వారందరూ కూడా మీ యొక్క ఆపరేషన్లు రోటరీ క్లబ్ ద్వారా నిర్వహించామన్న సమాచారాన్ని ప్రతి ఒక్కరు తెలియజేయాలని తెలిపారు. నేటి ఈ శిబిరానికి విశేష స్పందన రావడం పట్ల అందరికీ రోటరీ క్లబ్ వారు హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు. అంతేకాకుండా నేత్రదానమును కూడా ప్రతి ఒక్కరూ అవసరమైన సమయంలో చేయాలని వారు తెలిపారు. అలా నేత్రదానం చేస్తే రెండు జీవితాలలో వెలుగులు నింపుతారని తెలిపారు. అనంతరం డాక్టర్ రాధిక తో పాటు దాతలను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పల్స్ పోలియో చైర్మన్ రత్నశేఖర్ రెడ్డి, రమేష్ బాబు, శివయ్య ,కొండయ్య ,శ్రీనివాసుల రెడ్డి, బండారు వెంకటచలం, మనోహర్ గుప్తా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థుల కలయిక

విశాలాంధ్ర - ముదిగుబ్బ : ముదిగుబ్బ ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91లో పదవ తరగతి వరకు చదివిన విద్యార్థిని, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం జరిగింది. వారు చదివిన గ్రామంలోనే 34 సంవత్సరాల తరువాత సమావేశమై నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులందరినీ వేదికపై ఆసీనులనుచేసి ఘనంగా సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. నాడు ఒకే తరగతిలో చదివిన 1507 మందిలో సుమారు 130 మంది వరకు హాజరై వారితోపాటు చదువుకొని చనిపోయిన పదిమందిని స్మరించుకున్నారు. అనంతరం ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకొని వారి వారి వృత్తులు స్థిరపడ్డ వివరాలు తెలుపుతూ సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. వివిధ శాఖలలో, వివిధ హోదాలలో తాము చేస్తున్నట్లు శిష్యులు వివరిస్తుండగా గురువులు సంబరమాచర్యాలు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు ఎన్ సైన్స్ రమణ,కాకర్ల రంగయ్య,కొల్లాయి రెడ్డి, చంద్ర నారాయణ, చిన్నయ్య, అన్నపూర్ణాలతో పాటు శిష్యులు గోల్డ్ రత్నం, షమ్మీ, దివాకరరెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటేష్ నాయక్, వెంకటరత్నం, వెంకటయ్య, సోమలచంద్ర, రాజి, శారద, గోనుగుంట్ల సోమశేఖర, చౌడయ్య, జగన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

భారత్ బుక్ ఆఫ్ రికార్డు కైవసం చేసుకున్న డాన్స్ మాస్టర్ లోకేష్



విశాలాంధ్ర-ధర్మవరం: హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియం లో భారత్ ఆర్ట్స్ సమస్త వారు, బాలోత్సవ్ చిల్డ్రన్స్ డే సెలెబ్రేషన్స్ వేడుకలు అంగరంగ వైభావంగా జరిగాయి. ఈకార్యక్రమం ఆహ్వానం కొరుకు ధర్మవరం రాకింగ్ స్టార్స్ డాన్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ లోకేష్ మాట్లాడుతూ భారత్ ఆర్ట్స్ వారు నిర్వహించిన బలోత్సావ్ చిల్డ్రన్స్ డే వేడుకలుకు రవీంద్ర భారతి ఆర్ట్స్ వారు మమ్మల్ని ఆహ్వానించునందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని, అలాగే మా అకాడమీ చేసిన నృత్యలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకోవడం జరిగిందని తెలిపారు.ఈనాట్య ప్రదర్శనలో,సోనీ, తన్మాయ్, శ్రావణి వందన,శిరీష్,దిలీప్, కావ్య,సునీల్ ఈ నాట్య ప్రదర్శన లో ఉన్నారని తెలిపారు. అనంతరం నృత్య ప్రదర్శన చేసిన అందరికి రవీంద్ర భారతి సంస్థ వారు, అలాగే సీనియర్ యాక్టర్స్ దివ్య వాని, జబర్దస్త్ ఆర్టిస్ట్ చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సత్కరించారు అని తెలిపారు. తదుపరిగా డాన్స్ మాస్టర్ లోకేష్‌కు భారత్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డును సంస్థ వారు అందజేయడం జరిగిందన్నారు. డాన్స్ మాస్టర్ లోకేష్ మాట్లాడుతూ కళ అంటే ధర్మవరం, ధర్మవరం అంటేనే కళ అనే ధర్మవరంలో ఎందరో నాట్యం మీద ఆసక్తితో ఉన్నారని వారిని అన్నివిధాలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని, అలాగే నాట్యం నేర్చుకోవాలి అని ఆసక్తితో ఉన్నవారికి పేద పిల్లలకు నా వంతుగా ఉచితంగా డాన్స్ నేర్పిస్తారని తెలియజేసారు. నా తల్లి తండ్రులకి నా పాదాభివందనలు నన్ను ఈ అవార్డు వచ్చేలా ఎంత గానో కృషి చేసిన నా విద్యార్థులకు,నాతోటి స్నేహితుడు డాన్స్ మాస్టర్ ముందు ఉండి నడిపించిన అస్లాం కి కృతజ్ఞతలు తెలియచేసారు.

గుడిలో చోరీకి పాల్పడి, వెనుతిరిగిన దొంగలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డులో వెలసిన కాలభైరవ దేవాలయంలో శనివారం రాత్రి దొంగలు హుండీని ధ్వంసం చేసి నగదును ఎత్తుకెళ్లడానికి ప్రయత్నం చేయగా, చివరకు హుండీ ఎంతకీ తెరుచుకోకపోవడంతో దొంగలు పరారయ్యారు. స్థానికులు గమనించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ధర్మవరంలో దొంగతనాలు అధికం కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు నిర్వహించే నైట్ బీట్‌ను పగడ్బందీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఓటర్ నమోదు



విశాలాంధ్ర - ధర్మవరం : ధర్మవరం నియోజకవర్గంలో ధర్మవరం రూరల్, అర్బన్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలలో ఓటర్ నమోదు కార్యక్రమంలో 70 దరఖాస్తులు రావడం జరిగిందని ధర్మవరం ఎమ్మార్వో (ఎఫ్‌ఎసి) సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ ఆర్డిఓ మహేష్ ఆదేశాల మేరకు రెండవ రోజు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో రెండవ రోజున నియోజకవర్గంలో ఫారం -6లో 43, ఫారం-7లో 11, ఫారం-8లో 16 వెరసి 70 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.ఈ ప్రత్యేక నమోదు కార్యక్రమం ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిందని తెలిపారు. తదుపరి ఎమ్మార్వో సురేష్ బాబు వివిధ పోలింగ్ నమోదు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలను తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడిటి ఈశ్వరయ్య, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సంజయ్ నగర్‌లో గల బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం అత్యంత వైభవంగా పూర్వ విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు రాఘవేంద్ర, శివరాం, నాగార్జున, నరేంద్ర మాట్లా డుతూ2003-04 సంవత్సరపు బ్యాచ్కు సంబంధించిన తాము 90 మంది ఒకే చోట కలవడం ఎంతో సంతోషాన్ని ఉత్సాహాన్ని ఇస్తోందని తెలిపారు. ఆనాటి తీపి గుర్తులను జ్ఞాపకం చేసుకుంటూ తిరిగి గురువులను కలవడం ఒక అపూర్వ సంఘటనగా ఉందని వారు తెలిపారు. నేడు పూర్వ విద్యార్థుల ఆయన మేము గురువులు తల్లిదండ్రుల ఆశీస్సుల మేరకు వారి వారి స్థాయిలలో జీవితంలో స్థిరపడడం జరిగిందని తెలిపారు. ఏది ఏమైనా గురువులను మరోసారి ఒకే వేదిక మీద కలవడం మాకు చక్కటి ఉత్సాహంతోపాటు గర్వంగా ఉందని తెలిపారు. 90 మంది విద్యార్థులు వేదిక మీద ఆనాటి పాఠశాలలో తాము నేర్చుకున్న జ్ఞాపకాలను వారు మాట్లాడారు. తదుపరి పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్, మాజీ హెడ్మాస్టర్ శ్రీనివాసులురెడ్డి, డ్రిల్ మాస్టర్ లక్ష్మీనారాయణ, సైన్స్ టీచర్ సంజీవయ్య, ఆంగ్లం టీచర్ శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు. త్వరలో మా పూర్వ విద్యార్థుల తరపున పాఠశాలకు తగిన సహాయ సహకారాలను తప్పక అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 90 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని ఈ సమ్మేళన విజయవంతం చేశారు.

ఎలుగుబంటి దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు



విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని భాజ య్యపాళ్యం గ్రామా నికి చెందిన రైతు నాగరాజు(55)పై ఎలుగు బంటి దాడి చేసి సంఘటన ఆదివా రం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల కేళితే రైతు నాగరాజు తన పొలంలో పశువులకు గడ్డి కోస్తుండగా పొదల చాటు నుంచి ఎలుగుబంటి నాగరాజుపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు గ్రామస్తులు తెలిపారు. వెంటనే గ్రామప్రజలు రొళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలింగా డాక్టర్ సృజన వైద్యా చికిత్స అందించారు. పట్టపగలే ఎలుగుబంట్లు పొలాల్లోకి సంచరిస్తుండటంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఆటవిశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

టెక్నికల్ అసిస్టెంట్ రమేష్‌కు నివాళి

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల పరిధిలోని కూగీరనపాళ్యం గ్రామానికి చెందిన టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ శనివారం మృతి చెందాడు. ఈయన కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కుందుర్పి మండలంలో ఉపాధిహామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంటుగా విధులు నిర్వర్తించేవారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి, అనంతపురం డ్వామా పిడి సలీం బాషా, వైకాపా సమన్వయ కర్త ఈరలక్కప్ప మృతుడు రమేష్ కు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగరాజు,బూదిపల్లి నాగభూషణ్,కళ్యాణదుర్గం ఎపిడి రమేష్ నాయక్,ఎపిడి అసిస్టెంట్ దేవరాజు, శెట్టూరు ఎపిఓ నీరజ,ఈసి లక్ష్మానాయక్,టెక్నికల్ అసిస్టెంట్లు దాస్, కాచికుంట వెంకటేష్,శ్రీనాథ్,శ్రీనివాసులు, తిరుమలగౌడ్, లోకేష్ ,సతీష్,శేష టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటరమణ నాగరాజు సన్న హనుమంతు పాల్గొని నివాళులు అర్పించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 11, నవంబర్ 2024

ఉద్యమకారుడు ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభ

విశాలాంధ్ర - గుంతకల్లు : పట్టణంలోప్రజా సంఘాల ఆధ్వర్యంలో న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఆదివారం పీడిత ప్రజల ఉద్యమకారుడు ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా సంస్మరణ సభను నిర్వహించారు. సిటిజన్ ప్రోగ్రెషన్ ఫోరం (సిపియఫ్)కార్యదర్శి తార కేష్ ప్రజాసంఘాల నాయకులు కలిసి ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూల మాల వేసి,రెండు నిమిషాలు మౌనం పాటిం చారు. అమరహై ప్రొఫెసర్ సాయిబాబా, పౌరహక్కుల ఉద్యమంలో అమరులైన అసఖ్య వీరులకు జోహార్లు, అమరవీరుల ఆశయా లను సాధిద్దాం, మోడీ ఫాసిస్ట్ ప్రభుత్వ విధా నాలకు వ్యతిరేకంగా పోరాడుదాం నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ వ్యవహరించారు. ఓపి డియర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగరాజు,ఏపీ సి ఎల్ సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, సిటిజన్ ప్రోగ్రెసివ్ ఫోరం కార్యదర్శి తారకేష్, ఏపీ సంచారజాతుల రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల కార్యదర్శి స్వామి దాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అమలాపురం అనే గ్రామంలో 1967 జూలై 24న జన్మించిన ప్రొఫెసర్ సాయిబాబా తన ఐదో ఏటనే పోలియోతో రెండు కాళ్లు పోగొట్టుకున్నాడు తల్లి సహాయ ంతో అంగవైకల్యాన్ని,కుటుంబ ఆర్థిక వ్యవస్థను అధిగమిస్తూ అత్యంత ప్రతిభావం తుడుగా ఎదిగాడు.తన 28 ఏట హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రవేశించి విద్యార్థి ఉద్యమాల ప్రభావంతో ప్రజా ఉద్యమాలను నడిపాడు ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న యుద్ధాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. ఆపరేషన్ గ్రీన్ హంట్ కు వ్యతిరేకంగా మరణించే వరకు జాతీయ అంతర్జాతీయ గా సదస్సులను పెట్టి ప్రచారం చేశారు 2014లో ఆదివాసులతో పాటు సాయిబాబా లాంటి మేధావులపై ఊపా లాంటి క్రూర చట్టాలను బనాయించారు. 2017 మార్చిలో కోర్టు లో నేరం రుజువు కాకపోవడంతో సాక్షా దారా లు లేకపోయినా అత్యంత దుర్మార్గంగా సాయి బాబా మరో నలుగురిపై యావజీవ కారాగార శిక్ష మరియు 10 సంవత్సరాల శిక్ష ను విధించింది. ఈ కేసులో ఆపిల్ పైన తీర్పు రావడాని హైకోర్టులో ఐదు సంవత్సరాలు సమయం పట్టింది. ఈ విధంగా సాయిబాబా దాదాపు ఏడు సంవత్సరాల పాటు అండా సెల్లో నిర్బంధించినారు. చివరకు సాయిబాబా తల్లి మరణిస్తే చూడ్డానికి కూడా కోర్టు పెరో ల్‌ను ఇవ్వకుండా నిరాకరించింది 2022లో నాగపూర్ బెంచ్ వీరిని నిర్దోషులుగా గుర్తిస్తూ కేసును కొట్టి వేసినప్పటికీ సుప్రీంకోర్టులో ఎన్ఐఏ పోలీసులు బెయిల్ రాకుండా అడ్డుకు న్నారు.చివరకు నాగపూర్ బెంచి 2024 మార్చిలో సాయిబాబా తదితరులను నిర్దోష లుగా తీర్పు చెప్పడం జరిగినది. జైల్లో ఉన్న సాయిబాబా ఖైదీల హక్కుల కొరకు తన సౌక ర్యాల కొరకు ఎన్నో నిరాహార దీక్షలు చేప ట్టాడు చివరకు జైలు నుంచి బయటకు వచ్చి న తర్వాత అక్టోబర్ 12న ఆయన మరణిం చారు. ఆయన చూపిన పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మోడీ ప్రభుత్వం చేస్తున్న ఫాసిస్ట్ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేయడం ద్వారానే మనము ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబాకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు యేసు రత్నం , సిఐటియు పట్టణ కార్యదర్శి రమేష్ , పట్టణ పేదల సంఘం కార్యదర్శి జిలాన్, డివైఎఫ్ఐ కార్యదర్శి సురేష్ , హరిత వికలాంగుల సంక్షేమ సంఘం కార్యదర్శి మోహన్ నాయక్, తదితరులు ప్రసంగించారు.లెక్చరర్ పకీరప్ప , ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు సత్తార్, భాష, విశ్వనాథ్ , నారాయణ రాందాస్ షేక్షావలి గోపి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు హర్షనీయం

విశాలాంధ్ర-ఉరవకొండ: విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి నిస్వార్థ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభ పోటీలను నిర్వహించడం హర్షనీయమని అమ్మ తొలి దైవం సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు పాటల్ రాజశేఖర్, విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు భాష తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్.కె ప్రభుత్వ హైస్కూల్లో నిస్వార్థ సంస్థ నిర్వహిస్తున్న ప్రతిభ పోటీలకు వారు న్యాయం నిర్ణయతలుగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నైతిక విలువలను పెంపొందించే విధంగా నిస్వార్థ సంస్థ వివిధ అంశాలలో ప్రతిభ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. సంస్థ వ్యవ స్థాపకులు తాటికొండ వెంకట మాట్లాడుతూ 4 నుంచి తొమ్మిదవ తర గతి చదువుతున్న విద్యార్థులకు గానం,నృత్యం నాటకం, సాంప్ర దాయ దుస్తులు ధరించుట, నీతి పద్యాలు, నీతి కథలు, శ్లోకాలు ఏకపాత్రా భినయం ముఖా అభినయం అంశాలలో పోటీ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ పోటీలలో దాదాపు 500 మంది విద్యార్థులు పాల్గొ న్నారని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నవంబర్ 14వ తేదీ జరిగే బాలల దినోత్సవం కార్యక్రమ ంలో ప్రశంసా పత్రాలు బహుమతులను కూడా అందిస్తామ న్నారు.ఈకార్యక్రమంలో హైస్కూల్ విశ్రాంతి ఉపా ధ్యాయు ల భాష,నిస్వార్థ ప్రతినిధులు శ్రీనివాస్,శ్రీదేవి, శైలజ, నిర్మల, భాగ్య,సుజాత వేణుగోపాల,రాజశేఖర్, పాల్గొన్నారు.

ప్రాచీన ఆలయాలపై సాహిత్యం రావాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ప్రాచీన ఆలయాల విశిష్టతను తెలపడం కోసం మరింత సాహిత్యాన్ని వెలుగులోకి తీసు కురావాలని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆచా ర్యులు, పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ గుండ్లూరు బాలసు బ్రమణ్యం చెప్పారు.ఆదివారం సాయి ఆరామంలో చరిత్ర కారుడు మైనాస్వామి రాసిన ప్రాచీన ఆలయాల వైభోగం పుస్తక ఆవిష్కరణ సభకు అధ్యక్షత వహిస్తూ మైనాస్వామి చేస్తున్న కృషిని అనుసరిస్తున్న మార్గాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పరిశోధకులను కోరారు. ఆంధ్ర రాష్ట్రంలో కొన్ని వేల ఆలయాలు ఉన్నాయని ,వాటికి సంబంధించిన సమగ్ర సమాచారం అతి తక్కువగా లభ్యమవుతుందని, ప్రతి ఆలయంపై ఒక పుస్తకాన్ని తీసుకొని రావాలని దేవాదాయ శాఖకు ఆయన విజ్ఞప్తి చేశారు. పుస్తకావి ష్కరణ అనంతరం మైనాస్వామి మాట్లాడుతూ, బృహత్తర పర్యాటక వలయం అభివృద్ధిలో భాగంగా తాను ప్రాచీన ఆలయాల వైభోగం పుస్తకాన్ని రాశానని తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని హేమావతి నుంచి తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి వరకు గల ప్రాచీన ఆలయాల పై ముఖ్యమ ంత్రి చంద్రబాబు కు ఒక నివేదికను సమర్పించినట్టు తెలియజేశారు. ఆ నివేదిక ఆధారంగా అభివృద్ధి జరిగితే ఆయా ప్రాంతాల రూపురేఖలు సమూలంగా మారడమే కాకుండా ఆయా ప్రాంతాల్లో ఉపాధి పెరుగుతుందని ఆదాయం లభిస్తుందని చరిత్రకారుడు వివరించారు. కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న కదిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ మైనాస్వామి సహకారంతో కదిరి నరసింహస్వామి సన్నిధి పై ఒక పుస్తకం తీసుకురావాలని సంకల్పించినట్టు చెప్పారు. ప్రాచీన ఆలయాల వైభోగం గురించి తెలుసుకోవాలంటే భావితరాలకు తెలియ చెప్పాలంటే ఇటువంటి పుస్తకాలు మరిన్ని రావాలని శ్రీనివాసరెడ్డి అభిలాషించారు. ప్రాచీన ఆలయాలను సందర్శించడం ద్వారా మనోవికాసం కలగడమే కాకుండా, ఆచార సంప్రదాయాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని వీ.హెచ్.పి నాయకుడు డాక్టర్ వేదవ్యాస్ తెలియజేశారు. పుట్టపర్తి ప్రాధాన్యతను భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సేవలను వివరిస్తూ మైనాస్వామి గతంలో రాసిన పుస్తకాన్ని పునర్ ముద్రించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు ఆర్ కొండమరాజు కోరారు. ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలకు పట్టు కొమ్మలుగా నిలిచిన ఆలయాల గురించి మరింతగా ప్రచారం నిర్వహించాలని పుట్టపర్తి టిడిపి పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రత్నప్ప పేర్కొన్నారు. పుట్టపర్తి పట్టణ అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షుడు కోట సత్యం మాట్లాడుతూ, ఆలయాల చరిత్ర, సంస్కృతిని వెలికి తీయడం కోసం సుమారు 35 సంవత్సరాల నుంచి మైనాస్వామి పరిశోధన చేస్తుండడం తాను ప్రత్యక్షంగా చూస్తూ ఉన్నానని అభినందించారు. తెలుగుదేశం నాయకుడు సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, ఆలయాల భూములను పరిరక్షించాలని దేవాదాయ శాఖకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీష్, సుధాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, వంగంపల్లి గోపి తదితరులు మైనాస్వామి పరిశోధనను కొనియాడారు.

మృతుని కుటుంబానికి 15 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తనకల్లు : చౌక ధాన్యపు గోడౌన్లు కూలీగా పనిచేస్తున్న మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన నరసింహులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి అన్ని విధాల ప్రభుత్వ ఆదుకునే విధంగా చేస్తామన్నారు. సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అమాలి వర్కర్స్ సమావేశపరిచి వారికి ప్రభుత్వం అందించే సదుపాయాలను గురించి వివరించి వాటిని ప్రభుత్వం అందించేలాగా సిఐటియు మీకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వేమన్న రైతు సంఘం నాయకులు శివన్న, సివిల్ సప్లై యూనియన్ నాయకులు శ్రీరాములు,గంగాధర్, కిష్టప్ప, కొండయ్య, ఫక్రుద్దీన్, శివ, లక్ష్మీనారా యణ, శ్రీనివాస్, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని వాల్మీకుల ఆరాధ్య దైవం ఆదర్శప్రాయుడు శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. వాల్మీకి శిలా పలక ఆవిష్కరణ చేసి ఘనంగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాల్మీకి సోదరులు పాల్గొన్నారు. గ్రామంలో ఉన్న వాల్మీకి విగ్రహానికి పూజలు నిర్వహించి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా పెద్ద ఎత్తున మహిళలు జ్యోతులను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, పిఏ బాలాజీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బేవినహళ్లి ఆనంద్, నరేంద్ర గ్రామ ప్రజలు, వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహా ఆవిష్కరణకు తరలిన మడకశిర నాయకులు

విశాలాంధ్ర - అగళి : కదిరి పట్టణంలో స్వాతంత్ర సమర యోధులు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరణకు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కోల్లకుంట అంజినప్ప ఆద్వర్యంలో హిందూపురం నుంచి కదిరికి వాహనాల్లో భారీగా బయలుదేరి వెళ్ళారు. మడకశిర నియోజకవర్గం నుంచి వడ్డెర సంఘం నాయకులు మున్సిపల్ కాంట్రాక్టర్ అక్కంపల్లె బాబు మడకశిర మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వడ్డె రఘురాం, మునిసిపల్ మాజీ కౌన్సిలర్ నాగరాజు,హరి,దేవరాజు తదితరులు బయలుదేరి వెళ్ళారు.

వడ్డెర్ల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

విశాలాంధ్ర-కదిరి: వడ్డెర్ల అభివృద్ధికి,సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన వడ్డెర ఓబన్న విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలతో పాటు వడ్డెర్ల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వడ్డెర్ల జిల్లా అధ్యక్షులు అంజినప్ప తో పాటు పెద్ద ఎత్తున వడ్డెర సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-తనకల్లు: 1983 వ సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల 40 సంవత్సరముల పూర్తయిన సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అనంతపురానికి చెందిన మార్బ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సజావుగా సద్విని యోగం చేసుకున్నారు. బిపి షుగర్ ఈ సియు టి డి ఎకో తదితర పరీక్షలను ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి నిపుణులైన డాక్టర్లచే పరీక్షలు కొనసాగించారు పేద ప్రజలు ఇలాంటి పరీక్షలు నిర్వహించుకోవాలంటే నాలుగు నుండి ఐదు వేల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్ నాగరాజు తెలిపారు.ఈ పరీక్షలతోపాటు అత్యవసర చికిత్సలు అవసరం ఉన్నవారికి అనంతపురంలో ఆరోగ్యశ్రీ ఈ హెచ్ ఎస్ ద్వారా పూర్తిగా ఉచితంగా అందిస్తామన్నారు. పేద ప్రజల ఆర్థిక కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినందుకు పూర్వ విద్యార్థులకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వైద్య బృందానికి పూర్వ విద్యార్థులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాబు ప్రసాద్, మాధవరెడ్డి, సురేష్ గుప్తా, మల్లికార్జునరెడ్డి, కేశవరెడ్డి, దామోదర్ రెడ్డి, రవి, ఈశ్వరయ్య, హేమలత, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం : జిల్లా కలెక్టర్ చేతన్, ఆర్డీవో మహేష్ ఆదేశాల మేరకు మండలములోని వివిధ పంచాయతీలలో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ (ఎఫ్ ఎ సి) సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రజా సమస్యల పరిష్కారిక వేదిక లో భాగంగా ఈ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆయా గ్రామసభలలో సంబంధిత అధికారులు ఉంటారని, ప్రజలు తమ యొక్క సమస్యలను ఏవైనా సరే తెలుపుకునే అవకాశం తో పాటు దరఖాస్తును ఇస్తూ తమ ద్వారా రసీదును కూడా పొందవచ్చునని, అనంతరం ఆన్లైన్లో నమోదు చేసి, విచారణ తర్వాత షెడ్యూల్ తేదీ ప్రకారం పరిష్కరించబడునని తెలిపారు. ఇప్పటికే గ్రామాలలో గ్రామ సభల యొక్క వివరాలను సంబంధిత సచివాలయం, వీఆర్వోల ద్వారా తెలియపరచడం జరిగిందని తెలిపారు. ఈనెల 12న దర్శనమల, 13న నేలకోట, 14న మల్లా కాలువ, 15న ఏలుకుంట్ల, బుడ్డారెడ్డిపల్లి, 19న రావుల చెరువు, 20న తుమ్మల, సుబ్బారావు పేట, 21న పోతుల నాగేపల్లి, 22న గోట్లూరు, 26న చిగిచెర్ల, 27న రేగాటిపల్లి ,28న కునుతురు, 29న ధర్మవరంలో ఉంటుందని తెలిపారు.

చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

విశాలాంధ్ర-పెనుకొండ: టీడీపీలో ముస్లిం మైనార్టీలకు పెద్దపేట వేసి ఉన్నత పదవులు ఇచ్చి గౌరవిస్తున్నందున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పెనుకొండకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు క్షీరాభిషేకం చేసి చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలని వారు నినాదాలు చేశారు. రెండవసారి రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన కార్పొరేషన్ పదవులలోను ముస్లింలకు పెద్దపీట వేశారని శాసనమండలి మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మహమ్మద్ అహ్మద్ షరీఫ్ కు క్యాబినెట్ ర్యాంకు ఇస్తూ మైనార్టీ వ్యవహారాలు సలహాదారుగా ప్రభుత్వం నియమించిందని అలాగే మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వము పెద్దపీట వేస్తున్నదని భావించి నినాదాలు చేశారు ఈ కార్యక్రమానికి దాదు (నదీముల్లా) ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు నిసర్వుల్లా ,అస్లాం షౌకత్ వలి,నజీర్ అహ్మద్ ,ఫయాజ్ ,రియాజ్, అక్రమ్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 1990 - 1991 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి పాఠశాలలో విద్యను అభ్యసించిన పాఠశాల ఉపాధ్యాయులు వారి నేర్పిన విద్యాబుద్ధులు వారి నేర్పిన క్రమశిక్షణ, తోనే ఒక రకముగా మంచి భవిష్యత్తులో తమ కాళ్ళ పై తమ సంసార కుటుంబాన్ని పోషిస్తున్నామని,తల్లి తండ్రి తర్వాత గురువే దైవము అని అలనాటి ఉపాధ్యాయులను వారి చెప్పిన పాఠ్యాంశంలోని పాఠాలను గుర్తు తెచ్చుకోవడం జరిగినది,, ఒకరినొకరు కలుసుకొని వారి వారి కుటుంబ సభ్యుల గురించి ఎవరు ఏ రకంగా బతుకు జీవంలో సాధిస్తున్నామని ఒకరినొకరు ప్రేమ ఆప్యాయతగా మాట్లాడుకోవడం జరిగినది,అలనాటి ఉపాధ్యాయులను ఆహ్వానించి భారీగా సన్మానించడం జరిగినది, ఈ కార్యక్రమంలో అలనాటి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సంతోషాన్ని వ్యక్తం చేసుకున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన టీడీపీ నేత ఆకుల బాబు

విశాలాంధ్ర - నార్పల : మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆదివారం అనంతపురంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుని టీడీపీ నాయకులు ఆకుల బాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయనతో పాటు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, ఇస్మాయిల్, ప్రదీప్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహిస్తున్న సంద రాఘవ

విశాలాంధ్ర - ధర్మవరం : ఎంతోమందిలో క్రీడా నైపుణ్యమున్నప్పటికీ సరైన ప్రోత్సాహం లేక ఇబ్బంది పడుతున్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రముఖ చేనేత నాయకులు సంద రాఘవ ముందుకు రావడం అభినందనీయమని ఒకటవ పట్టణ సీఐ నాగేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీలో భాగంగా 5వ రోజు సిఐ నాగేంద్ర ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. పోటీల్లో రెండు జట్ల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగింది. మొదటిసారి విశ్వనాథ్ వర్సెస్ ఎస్ ఎల్ వి జట్ల మధ్య పోటీలు నిర్వహించగా ఇందులో ఎస్ఎల్వి జట్టు కు విజయం వరించింది. అనంతరం ఛాలెంజర్ వర్సెస్ నాయక్ జట్ల మధ్య పోటీ నిర్వహించగా నాయక్ జట్టు ఘన విజయం సాధించింది. మూడోసారి అర్జున్ టైటాన్స్ వర్సెస్ సోమందేపల్లి పోటీ నిర్వహించగా సోమందేపల్లి జట్టు విజయాన్ని సాధించింది. అనంతరం దంపెట్ల, అగ్రహారం జట్ల తలపడగా అగ్రహారం జట్టు విజయాన్ని అందుకుంది. ఐదవ సారి జరిగిన క్రికెట్ పోటీలో మేడాపురం వర్సెస్ కనగానపల్లి జట్ల మధ్య పోటీ నిర్వహించగా మేడాపురం జట్టు విజయాన్ని అందుకుంది. చివరిగా ఎర్రోనిపల్లి వెర్సెస్ వెంకటన్న లయన్స్ మధ్య పోటీ జరగగా వెంకటన్న లయన్స్ కు విజయం వరించింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రముఖ చేనేత నాయకులు సంద రాఘవ, నిర్వాహకులు జింకా పురుషోత్తం,శ్యాంసుందర్, అఖిల్, జావేద్, భరత్, సాయినాథ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు శిబిరాలు తనిఖీ



విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పెనుకొండ ఆర్డీఓ టి. ఆనంద్ కుమార్ పరిశీలించారు. పెనుకొండ అర్బన్‌లో జిల్లాపరిషత్ హైస్కూల్ (గర్ల్స్)లో ఉన్న పోలింగ్ కేంద్రాలు 166,167, 168లను,అలాగే గవర్నమెంట్ హైస్కూల్‌లో 154, 155 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఆర్డీఓ ఆనందకుమార్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ -2025 భాగంగా ఈ నెల 9,10,23 మరియి 24 తేదీలలో పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో 265 పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకూ ఉంటారు, అని వారి దగ్గర 18 సం,, నిండిన యువత తమ ఓట్లను ఫారం 6 నందు నమోదు చేసుకోవాలని తెలిపారు.అలాగే ఫారం 7 నందు ఎవరైనా చనిపోయినవారు మరియు శాశ్వతంగా గ్రామం వదిలిన వారు ఉంటే ఫారం 7 ఇవ్వాలని తెలిపారు .అలాగే ఓటరు జాబితాలో ఫోటో కరెక్షన్స్, పేరు మరియు ఏ ఇతర కరెక్షన్స్ ఉన్న ఫారం 8 ఇవ్వాలని తెలిజేశారు. ఈ కార్యక్రమం లో పెనుకొండ ఆర్డీఓ టి.ఆనంద కుమార్ ,తహసీల్దార్ కె.శ్రీధర్ ,ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సి.గణేష్ కుమార్ మరియు బీఎల్ ఓ లు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - అగళి : మండలంలోని అక్కగార్ల దేవరపల్లి గ్రామం పొలిమేరలో వెలసిన ఏడుగురు అమ్మవార్లు, మల్లమ్మ, బొమ్మ లింగేశ్వర స్వామికి వివిధ హోమ కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. కావలమ్మ, జీరిగాలమ్మ, ముదుపమ్మ, చిక్కమ్మ, రట్టాలమ్మ, గ్యారక్క, మారక్క, మల్లమ్మ, బొమ్మలింగేశ్వర స్వామి వారి విగ్రహాలకు వివిధ రకాల పూలు, వెండి ఆభరణలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం విగ్రహాల పునఃప్రాణ ప్రతిష్టపన, జలది ఉత్సవ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం ఆలయం ఆవరణంలో వివిధ దీక్ష హోమాలు నిర్వహించారు. నవగ్రహహోమ, అష్టదికపాలక హోమ,దుర్గాది కర్మ సద్గుణ్య హోమ,చతుష్షి యోగినిహోమ,వాస్తు హోమ, అంకురా బ్రాహ్మది హోమం, వాస్తంగా కళ తత్వ హోమ, నవదుర్గ హోమ, మహా కాళీ, మహాలక్ష్మి, మహా సరస్వతి హోమ, లఘు పూర్ణహుతి, తీర్థం ప్రసాద వినియోగం, అష్టదిగ బలిహరణ హోమ తదితర వివిధ హోమము కార్యక్రమాలను విద్వాన్ డాక్టర్ ప్రకాష్ చార్, అర్చకులు మల్లేష్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, దొక్కలపల్లి గ్రామస్తుల సమక్షంలో వేద పండితులు, పురోహితులు,ఘనంగా నిర్వహించారు. హోమం కార్యక్రమంలో ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-కూడేరు : పయ్యావుల శ్రీనివాసులు మరియు ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు ఆదివారం కూడేరు మండలం కూడేరు, ముద్దలాపురం, కరుట్లపల్లి గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మురళి, కురుగుంట మలోబులు, జయ ప్రకాష్ గౌడ్, బాటవెంకటేశులు, బొమ్మయ్య, చంద్ర, నిరంజన్ చౌదరి, మర్రిస్వామి ఇతర నాయకులు పాల్గొన్నారు.

విరబూసిన బ్రహ్మ కమలం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో పెన్నాహోబిలం ఆలయ మాజీ చైర్మన్ ముత్తులూరు అశోక్ కుమార్, అనిత దంపతుల ఇంటి ఆవరణలో ఆదివారం తెల్లవారుజామున బ్రహ్మ కమలం పువ్వు వికసించింది. సంవత్సరానికి ఒకసారి వికసించే ఈ పుష్పాన్ని చూడడానికి గ్రామంలోని మహిళలు తరలివచ్చి మంగళహారతులు, కొబ్బరికాయ కొడుతూ పరమేశ్వరుని వేడుకుంటూ పూజలు చేశారు.

కార్తీక వనభోజనాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం లత్తవరం గ్రామంలో ఉమామహేశ్వర ఆశ్రమంలో కార్తీక మాస ఆదివారం వన సమారాధ నలు ఘనంగా జరిగాయి. ఉసిరిచెట్ల వద్ద మహిళలు పూజలు చేసి దీపాలు వెలిగించి శివయ్యను స్మరించారు. సాయంత్రం వరకు ఆటపాట లతో ఉల్లాసంగా గడిపి సహపంక్తి భోజనాలు చేశారు. రుచికరమైన వంటలను ఆస్వాదించారు. ఈ వనభోజన కార్యక్రమాలకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు చిన్న పెద్దలు వరకు వయసుతో సంబంధం లేకుండా ఆటపాటలతో సందడిగా వనభోజనాలను నిర్వహించారు.

ఓటరు నమోదుకు 18 దరఖాస్తులు

విశాలాంధ్ర-లేపాక్షి : లేపాక్షి మండల వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంకు 18 దరఖాస్తులు అందినట్టు తహసిల్దార్ సౌజన్యలక్ష్మి తెలిపారు. అందులో ఫారం-6కు 10, ఫారం-7కు 4, ఫారం-8కు 4 దరఖాస్తులు అందినట్టు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా లేపాక్షిలోని 10 పోలీంగ్ కేంద్రాలల్లో నిర్వహిస్తున్న ఓటరు నమోదును తహసిల్దార్ పరిశీలించి బిఎలీఓలకు సూచనలు చేసారు.